# మనసు మూగదేగానీ...

డాక్టర్. కె. శ్రీనివాసులరెడ్డి

అందరిలోకి నల్లగా, వాళ్ళందరికన్నా అందంగా, మరెంతో తెలివిగా వుండే భాగ్యలక్ష్మి అంటే ఆ రోజుల్లో వల్లమాలిన ప్రేమ. అభిమానం.. ఇష్టం. ఆరాధన. ఏవిటో చెప్పలేను.

అంతర్గతంగా ఆ చారడేసి కళ్ళలో దాగి వున్న మత్తు. చక్కటి ముక్కు.. చక్కటిది.. అంతే... అంత కంటే వర్ణించలేను. వేసుకున్న దుస్తులకే అందాలను తెచ్చే వయసు పొందిక. భువినంతా పరుచుకున్న ఈ కాంతి ఆమె నవ్వు వెలిగించిందనే నా అభిప్రాయం. ముద్ద మందారం తన రంగును ఆమె పెదవుల నుంచే అరువు తెచ్చుకుంది. అణచీ అణచనట్టుగా వుండే పై పెదవి ఆమె హుందాతనాన్ని యినుమడింపజేసేది. నూటికి నూరు పాళ్ళు భారతీయ సంప్రదాయానికి, సంస్కృతికి ప్రతీకగా కనిపించేది.

మూడు దశాబ్దాలు గడిచినా ఆ రూపు, ఆమె తలపు అప్పుడప్పుడూ గిలిగింతలు పెడుతూనే వుంది. ఆమె నా స్మృతి పథంలో ఇంతకాలం నిలిచేందుకు.

మా క్లాసులో బాగా చదివే వాళ్ళలో ఆమె మొదటిది. ఆమె, శ్రీలక్ష్మి, వసంతలక్ష్మి, ఆదిలక్ష్మి, సామ్రాజ్యలక్ష్మి స్నేహితులు. ఎప్పుడూ ఒక్కటిగా తిరిగేవారు.

ఆ రోజు ఇంగ్లీషు క్లాసు. టీచరు చండశాసనుడు. పాఠం చెబుతూ మధ్యలో ప్రశ్నలు వేయడం మొదలు పెట్టాడు. ఇంకేముంది నా గుండెల్లో రైళ్ళు పరుగులెత్తడం మొదలు పెట్టాయి. ఆటలు, పరుగులు తప్ప చదువు మీద అంత శ్రద్ధ వుండేది కాదు నాకు.

చెప్పని వాళ్ళకు చెంప చెళ్ళుమనిపించడమో! వీపు విమానం మోత మోగించడమో! బెంచి మీద నిలుచోబెట్టడమో జరుగుతూ వస్తోంది. అదేవిటో ఎవ్వరూ ఆ ప్రశ్నకు సమాధానం చెప్పలేకపోతున్నారు. నావంతు ఇక ఎంతో లేదు. అప్పటికే ముచ్చెమటలు పోసేశాయి. గుండె శబ్దం భయంకరంగా వినిపిస్తూ వుంది. తప్పదు!, ఈ రోజు అవమానం. జ్ఞాపకం వచ్చిన దేవుళ్ళందరికీ మొక్కుకున్నాను ఈ గండం నుంచి తప్పించవలసిందిగా. అందులోనూ నా వెనుక వరుస నుంచే ఆడపిల్లలు. భూమి బ్రద్దలై అందులోకి కూరుకుపోతే బాగుండును అనిపించింది. ఉన్నట్టుండి ఏదో తెగింపు నాలో కలిగింది. ఆయన వైపే నేరుగా చూస్తూ, సమాధానం తెలిసినట్టు ధైర్యంగా విజయమో, వీరస్వర్గమో అన్నట్టు కూర్చున్నాను.ప్రశ్నను మళ్ళీ నొక్కి చెబుతూ నా వైపు వస్తున్నాడు. ఇంకేముంది. అయిపోయింది.

కానీ ఆ క్షణంలో ఆయన చేయి ఆడపిల్లలవైపు తిరిగింది. అది కూడా ఆ లక్ష్మి బృందం వైపు. మరింకేం! వాళ్ళు తప్పక చెప్పేస్తారు. అంతటితో ఈ సమస్య తీరిపోయినట్టే. కొంచెం ఊపిరి పీల్చుకున్నాను. అదేవిటి! ఒక్కొక్కరే తలొంచుకు నిలుచుంటున్నారు. చివరకు భాగ్యలక్ష్మి కూడా?!

వాళ్ళ దగ్గర మంచి సమాధానం వస్తుందని ఆశించిన టీచరుకు నిరాశతో విపరీతమైన కోపం వచ్చింది. వాళ్ళను తిడుతూ విసురుగా తిరిగి కుర్చీ వైపు నడుస్తూ "నీవు చెప్పరా రెడ్డీ!" అన్నారు. ఆమాట నాకు వినిపించినా అర్థం కాలేదు. వంట్లోంచి సెగలు, పొగలు బయలుదేరాయి.

"విన్నేరా చెప్పు!" అంటూ ఒక్క అరుపు అరిచాడు కుర్చీలో కూర్చుంటూ.

లేచి నిలబడాలంటే కాళ్ళు స్థిరంగా లేవు. వెన్నులోంచి వణుకు పుట్టుకొస్తోంది. శిక్షకు సిద్ధపడి, వున్న ధైర్యాన్నంతా కూడకట్టుకుని, తడబడుతూ, గొంతు తడుపుకుంటూ ఏదో చెప్పేశాను. ఎదురు చూస్తున్నాను ఉగ్గబట్టి! ఏం శిక్ష విధిస్తాడోనని!

"వెయ్యరా చెంప దెబ్బలు!". ఆయన అరుపు క్లాసురూమ్‌లో ప్రతిధ్వనించింది.

అది వినిపించినా అర్థం కాలేదు. "నేనిమిటి? చెంప దెబ్బలు వేయడమేమిటి? అందునా ఆడపిల్లలకు.. పైగా బాగా చదివే వాళ్ళకు.. భాగ్యలక్ష్మికి కూడానా!? నేను కరెక్టుగా చెప్పానా!?"

ఏం చేయాలో తోచక వణికి పోతున్న కాళ్ళను అదుపుచేసుకోలేక భయంతో ఒళ్ళంతా చెమటతో తడిసిపోయింది. ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేకపోయాను. ఏమాత్రం ఇష్టం లేదు. "వేస్తావా? నీకు వేయమంటావా?" అంటయ ఒక్క ఉదుటున లేచాడు. అంతే. ఏం చేశానో తెలియదు. చెంప దెబ్బలు ఎలా వేశానో? సీటులో ఎప్పుడు వచ్చి కూర్చున్నానో నాకే తెలియదు. అవమానాన్ని భరించలేక వాళ్ళు భోరున ఏడ్వడం మాత్రం తెలుసు. వాళ్ళకు క్షమాపణ చెప్పుకోవాలనిపించింది. అంత ధైర్యం నాకు లేదు. ఎప్పటికయినా వాళ్ళు నామీద కసి తీర్చుకుంటారని భయపడుతూ వుండేవాడిని. ఈలోగా హైస్కూలు చదువు పూర్తయింది. కానీ ఆ క్షణంలో భాగ్యలక్ష్మి చూపిన చూపు నన్నింకా వెంటాడుతూనే వుంది. ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే మిగిలిన వాళ్ళందరూ అవమానంతో రగిలిపోయినా భాగ్యలక్ష్మి కంటి నుంచి ఒక్క కన్నీటి బొట్టు కూడా రాలలేదు. ఆశ,నిరాశలు, సుఖదు:ఖాల స్రవంతిలో ఆమె స్మృతి నాతోబాటు సజీవంగా పయనిస్తూనే వుంది. నన్ను అనునయిస్తూనే వుంది.

నేను ఏరికోరి నాతోపాటు వైద్య వృత్తి చదువుతున్న ముద్దమందారాన్ని పెండ్లి చేసుకొని, విదేశాలకు వెళ్ళే అవకాశం వున్నా ఇక్కడే స్థిరపడ్డాను. మూడు పూవులు, ఆరు కాయలుగా శోభిస్తున్న తరుణంలో నా సహచరి హఠాన్మరణంతో విరక్తితో, నిస్పృహతో పాతాళానికి కృంగిపోయాను. ఎటుచూసినా చీకటి!, అయోమయం!. దిగ్భ్రాంతితో జీవితం మీద అనురక్తి పూరితిగా అడుగంటి పోయింది. కానీ జీవించాలి! ఏదో సాధించాలనీ కాదు. సంపాదించాలనీ కాదు. పిల్లలకోసం బాధ్యత ఆత్మహత్యను జయించింది.

అన్నింటికంటే ఘోరమైన శిక్ష అటూ ఇటూ కాని వయసులో భార్యను పోగొట్టుకోవడం. అందునా ప్రేమించి పెళ్ళాడిన సహచరి దూరమైన గతం నరకం కంటే దుర్భరమైన యమకూపం. ఆత్మహత్య చేసుకోలేను కనుక, కాలాన్ని కాల్చుకు తినడానికి వేరే అలవాట్లను ఆశ్రయించలేని అసమర్థుడిని కనుక, బ్రతకడానికి ఆశను ఏదో విధంగా పెంచుకోవాలి కనుక, గతాన్ని తవ్వుకోక చేసేది ఏమీ కనిపించలేదు. ఆ పొరల్లో గుప్తంగా సజీవంగా వున్న భాగ్యలక్ష్మి స్మృతి మధురమై నాకు కాస్త మనశ్శాంతిని ఇవ్వగలుగుతూ వుంది. ఆమె ఊహల్తో గతాన్ని కాసేపయినా దూరంగా వుంచగలుగుతున్నాను.

విధి వంచితులకు శేష జీవితాన్ని కొంతయినా ఆనందదాయకంగా గడపాలంటే ఒకా

నొక అందీ అందని ప్రేయసి ఆరాధనా స్మృతి ఎంతయినా అవసరమేమోననిపిస్తోంది.

జీవన పోరాటంలో హృదయంలో గుసపాలు దిగినా చచ్చిపోలేదు. అందుకనే పంచుకునే మనిషి వుంటే బాగుండునని మనసు తపించిపోయేది.

"ఐ యామ్ భాగ్యలక్ష్మి! అమెరికా నుంచి వస్తున్నాను".

"ఆర్ యు ద డాక్టర్ హియర్! మీరేనా డాక్టరు?"

క్షణంలో నాకు మతి తప్పింది. నోట మాట రాలేదు. పరిసరాలు అసలే గుర్తులేవు. ఆమెనే చూస్తుండిపోయాను. సందేహం లేదు. అదే మత్తు చూపు. అవే ముద్ద మందారపు పెదవులు.. భాగ్యలక్ష్మి!! నా ఎదురుగా ఆమె.. ఎంత అందంగా వుంది ఈ వయసులో కూడా!! ఇది నిజమా!?

నా ప్రవర్తనకు విసుగు చెందినట్టుగా "మీరేనా డాక్టరు?" అని కొంచెం గట్టిగా అడిగింది.

ఆశ్చర్యంతో, అదుపు లేని ఆత్రుతతో, తెలియని ఆనందంతో తలమునకలవుతున్న నేను ఈలోకంలోకి వచ్చేందుకు గట్టి ప్రయత్నమే చేయాల్సివచ్చింది.

"నేనే! చెప్పండి!" సంభ్రమాన్ని అణుచుకునే ప్రయత్నంలో తడబడ్డాయి నా మాటలు.

"ఐ మెట్ విత్ ఏన్ యాక్సిడెంట్.. ఒక లారీ నా కారుతో ఢీకొంది".

"ఏమిటి మీకా? ఎప్పుడు? ఎక్కడ? పెద్ద దెబ్బలేం తగలలేదు కదా!?" నేను ఎంత ఆత్రుతతో మాట్లాడుతున్నానో నాకే తెలియదు.

ఇక్కడకు దగ్గరలోనే జరిగిందట తను ఎయిర్‌పోర్ట్ నుంచి నెల్లూరు నెడుతుంటే. అక్కడున్న వాళ్ళ సహాయంతో నా దగ్గరకు వచ్చిందట. మరి నా దగ్గరకే ఎందుకు వచ్చింది? నన్ను గుర్తు పట్టిందా?

"మీకు ఎట్లా వుంది? తల తిరుగుతోందా? మైకంగా ఏమయినా వుందా?" అని అడుగుతూనే నర్సును కేకేశాను.

"రండి! చూస్తాను" అంటూ ఎగ్జామినేషన్ రూంలోకి నడిచాను. చూస్తే అక్కడక్కడ చర్మం లేచి, కందిపోయినట్టు చేతిమీద, ముఖం మీద కనిపించాయి.

"శరీరం మీద ఎక్కడన్నా గాయాలున్నాయా?" ఈ ప్రశ్న ఎందుకో నాకే ఎబ్బెట్టుగా అనిపించింది.

"ఏమో! చూస్తారా!? అంటూ పైట జారవిడిచింది.

"నో! వద్దు" అరిచినట్టు అనిపించింది నాకే. ఆమె నావైపు ఆశ్చర్యంగా చూసింది.

సర్దుకొని "దుస్తులు తీయాల్సిన అవసరం లేదు. లోపల గాయాలు ఏమీ లేవు కదా! అంటే రక్తం..! అని అడిగాను.

"ఏమో! నాకేం తెలుసు? చూడండి!".

నర్సును పిలిచి చూడమన్నాను. పెద్ద గాయాలు లేవని తెలుసుకున్న తరువాత ఆమెను పడుకోబెట్టి పరీక్ష చేస్తుంటే చేతులు వణుకుతున్నాయి. నన్ను నేను గట్టిగా తిట్టుకున్నాను.

కట్లు కట్టి కాసేపు అలాగే పడుకోమని నా రూంలోకి వచ్చి కూర్చున్నాను. ఆమె వెంటనే లేచి వచ్చి నా ముందు కూర్చుంది.

"నాకేం కాదు కదా! అన్నీ మానిపోతాయి కదూ! " ఆమె మాటల్లోని ఆతృత, భయం నన్ను ఆశ్చర్యపరిచాయి. కానీ అది సహజమే అనిపించింది. అయినా ఈవిడ భాగ్యలక్ష్మి కదా! ముఖాన్ని అరి చేతుల్లో వుంచుకుని కూర్చున్న ఆమె విచ్చిన పద్మపు రేకుల మధ్య అతిలోక సౌందర్యం పుష్పించిందేమో అన్నట్టుగా వుంది.

"వాటర్..మంచి నీళ్ళు కావాలి" అని అడిగింది.

తెప్పించబోయేలోగా "మినరల్ వాటర్ అయితే బాగుంటుంది" అంది.

ఆమె భయానికి నవ్వుకుని అని తెప్పించి ఇచ్చాను.

చేతికి తీసుకుందే కాని తాగలేదు.

"భయంగా వుందా?" అని అడిగాను యాక్సిడెంటు భయం ఇంకా తీరలేదేమోనని.

"అవును. ఇండియాలో ఏది తీసుకోవాలన్నా భయమే. అన్నీ సబ్-స్టాండర్డే. ఎప్పుడు బాగుపడుతుందో ఈ దేశం?, ఎక్కడ చూసినా దుర్గంధం!, ఎలా వుంటున్నారో ఇక్కడ?" తన అసహ్యాన్నంతా మాటల్లో చూపించింది.

నా మనసు చాలా నొచ్చుకుంది. ఇంకెవరయినా అయితే గట్టిగా కోప్పడి వుండేవాడిని.

ఆమె ఎక్కడో చూస్తూ ఆలోచిస్తోంది. బహుశః నన్ను జ్ఞాపకం తెచ్చుకుంటుందేమో!? అడుగుతుంది..మీరు ఆ స్కూల్లో..ఆరే.. ఆసంవత్సరం.. మీతో కూడా .. మా క్లాసుమేట్.. అడగాలనే ఆత్రుత నాలో తోసుకు వస్తోంది.

ఆమెను ఈ లోకంలోకి రప్పించాలన్నట్టు " మీతో ఇంకెవరయినా వచ్చారా?" అని అడిగాను.

"ఐ యామ్ అలోన్.. నేను ఒంటరిని" అని నవ్వింది. జీవితంలో కూడానా అని అడగాలని మనసు తొందరపడింది.

"..సామానంతా అక్కడే పడవేసి వచ్చేశాను". అంది అదే నవ్వుతో.

నా పరపతి ఉపయోగించి పోలీసుల్ని ఆమె దగ్గరకు రాకుండా చేసి వస్తువులన్నింటిని తెప్పించి పెట్టాను.

"ఈ రాత్రి పూట నాకు ప్రయాణం చేయాలని లేదు. ఇక్కడే వుంటాను" అంది నా వైపు చూస్తూ.



సందిగ్ధంలో పడిపోయాను. " ఇంటి దగ్గర మీ కోసం.." మధ్యలోనే అంది. "అవసరం లేదు. వాళ్ళెంతా నా కోసం ఎదురు చూడరు. నేను ఏం తెస్తానా? ఏం ఇస్తానా? అని కాచుక్కూర్చుంటారు!".

అలా మాట్లాడడం నాకు నచ్చలేదు. "తరచూ అమెరికా నుంచి రావడం కుదరదు, ఎప్పుడో సంవత్సరాల తరువాత వస్తున్న మనుషుల కోసం ఆత్రంగా వాత్సల్యాలతోనే ఎదురు చూస్తుంటారు కాని, ఏ పండక్కో, పబ్బానికో వేలం పాటలో కొన్న నాసిరకం సేవాలు, వాచీలు, రంగు పోయిన సిల్కు గుడ్డలు తెచ్చి ఇచ్చినా ఆనందంగా స్వీకరించి మా అత్తమ్మ, మా ఆడబిడ్డ, మా అక్క గారు, వదిన గారు అమెరికా నుంచి తెచ్చారు!" అని ఎంతో ఆనందంగా మురిసిపోతూ మనిషి మనిషికి చెప్పుకొని సంబరపడే వారి ఆత్రంగా బందాల్ని, అల్ప సంతోషాన్ని నీచత్వం క్రింద జమ కట్టినందుకు బాధపడ్డాను. మౌనంగా కూర్చున్న నన్ను చూసి "మీకు అభ్యంతరమైతే చెప్పండి. ఏదైనా హోటల్లో..!"

"నో! నో! అదేం లేదు. ఇక్కడ అంత మంచి హోటళ్ళు కూడా వుండవు". తరువాత ఏమి చెప్పాలి అనే ఆలోచనలో పడ్డాను. ఆమెను హాస్పిటల్లో వుండమని చెప్పలేను. ఎంతయినా చిన్ననాటి ఆరాధ్య దేవత.

"మీకు అభ్యతరం వున్నట్టుంది.."

"నాకు అభ్యంతరమని కాదు. హాస్పిటల్లో దోమలు జాస్తి. అందుకని ఇంటిలో.. నాతో ఒంటరిగా.. మీకు అభ్యంతరమేమో!" ఎలా చెప్పాలో తెలియని అయోమయ పరిస్థితిలో పడిపోయాను.

ఆశ్చర్యంగా నా వైపు చూస్తూ "నాకు అలాంటిది ఏమీ లేదు. ఐ నీడ్... నాక్కాస్త విశ్రాంతి కావాలి" అంది దృఢంగా ఎవి

"రండి! పైకి వెడదాం" అంటూ లేచి అలోచిస్తూనే నడుస్తున్నాను, ఆమె ఆగినట్టు అనిపించి వెనుదిరిగి చూశాను. ఇంకా తీసివేయని నా భార్య నేమ్ బోర్డ్ చూస్తోంది. నన్ను చూసి నాతో వచ్చి హాల్లో కూర్చుంది.

హాలంతా చిందర వందరగా పడివున్న వస్తువులన్నీ సర్దుతున్నాను. ఆవిడ నన్నే గమనిస్తోంది.

వచ్చి ఆమెకు ఎదురుగా కూర్చున్నాను.

ఆమె నా కళ్ళలోకి చూస్తూ " మీ భార్య.. ఆవిడ కూడా డాక్టరేనా? ఇక్కడే వుందా? వెతుకుతున్నట్టు నలువైపులా చూస్తూ నన్ను చూసింది.

"షి ఈజ్.. ఆమె లేదు.. ఆవిడ చని



## —ల్యూమర్'

ఫోటోలో కనిపించే ఈ జంతువు పేరు 'రింగ్ టెయిల్డ్ ల్యూమర్'. ఈ జంతువులు మెడగాస్కర్ లోని అడవులలో చెట్లమీద నివసిస్తుంటాయి. ల్యూమర్స్ తెల్లవారేముందు, చీకటిపడేముందు చాలా హుషారుగా ఉంటాయి.

ల్యూమర్ అనే మాటకు 'దెయ్యం' అని అర్థం. రాత్రి వేళలో అడవుల్లో చెట్ల మీద దూకుతూ ఉండే ల్యూమర్‌కు దెయ్యం పేరు దీనికి సరిగ్గా సరిపోయిందనిపిస్తుంది.

పోయింది" చెమర్చిన నా కళ్ళను దూరంగా తిప్పుకున్నాను. ఆ మాట అనేందుకు చాలా శ్రమ పడాల్సి వచ్చింది.

ఎంతకీ ఆవిడ మాట్లాడకపోయేసరికి తిరిగి చూశాను. దిగ్భ్రాంతితో నన్నే చూస్తోంది. ఆమె ముఖంలో విషాదం ప్రస్ఫుటంగా కనిపిస్తోంది.

నవ్వాను. ఎందుకు నవ్వానో నాకు తెలియదు.

"సో.. సాడ్...చాలా విచారకరమైన విషయం. మరి పిల్లలో"? అని అడిగింది.

మళ్ళీ మళ్ళీ ప్రశ్నించకుండా పిల్లలు మద్రాసులో చదువుతున్నారని, వంట మనిషి చేసి వెళ్ళి పోతుందని, ఆరు సంవత్సరాల నుంచి అజ్ఞాతవాసం చేస్తున్నానని.. అన్నీ చెప్పేశాను.

ఎలా భరించి వుండగలుగుతున్నారన్నట్టుగా అనిపించింది ఆమె చూపు.. నా ఆవేదనను ఎంత అణుచుకుందామనుకున్నా సాధ్యపడలేదు. లేచి లోపలకు వెళ్ళాను. ఆమెను డ్రెస్ మార్చుకోమని. తిరిగి వచ్చేసరికి ఆమె దుస్తులు మార్చుకొని కుర్చీలో కూర్చుని టేబిల్‌పై వున్న నా కవితలను తిరగేస్తూ వుంది.

ఇదో మంచి అవకాశం ఆమెకు నామీద అభిమానం పెరిగేందుకు. ఇప్పుడే ఆమెకు గుర్తు చేయాలి నేను ఆమె కలిసి చదువుకున్నామని. నాలోని ఆవేదనంతా ఆమె ముందు పెట్టాలి.

ఆమె ముందు కూర్చున్నాను. కళ్ళెత్తి నా వైపు చూసి మళ్ళీ నా కవిత్వం చూడడంలో నిమగ్నమయింది.


"మీరు ఆ స్కూల్లో చదివారు కదూ! మీతోపాటు మరో నలుగురు లక్ష్మిలు వుండే వారు కదూ! నేను..."

చదువుతున్న దాన్నించి దృష్టి మరల్చకనే "ఎప్పటి మాట! నాకు గుర్తు లేదు. నేను చాలా త్వరగా మరచిపోతాను. అంత అవసరమేముంది? ఓన్లీ ఫూల్స్ కెన్ రిమెంబర్ ది పాస్ట్, టైమ్ వేస్ట్" విసుగ్గా అంది.

ఆమె మాటలు నా గుండెల్లో ఈటెల్లా తగిలి తల తిరిగిపోయింది. నివ్వెరపోయిన లేచాను.

"వాట్ హేపెండ్.. ఏం జరిగింది? హఠాత్తుగా తలెత్తి నా వైపు చూసింది.

"ఏం లేదు.. ఏం లేదు.. ఏదో గుర్తుకు వచ్చి..!"




"మీరు చాలా యంగ్‌గా కనిపిస్తున్నారు. అందంగా కూడా వున్నారు. మళ్ళీ ఎందుకు పెళ్ళి చేసుకోలేదు? ఈ వయసులోనే కదా మీకు తోడు అవసరం?

ఇది అమెరికా కాదు అని చెప్పాలనిపించి ఇబ్బందిగా నవ్వి వూరుకున్నాను.

"నిజం. చాలా మందిని చూశాను గాని ఈ వయసులో మీలా అట్రాక్టివ్‌గా చలాకీగా వుండే వాళ్ళను చూడలేదు" .

చాలా మొహమాటం వేసింది. ఆవిడ అంత నిర్భయంగా, నిర్మొగమాటంగా మాట్లాడుతుంటే. ఆమెకు నేను అలా కనిపిస్తున్నందుకు ఒక వైపు సంతోషంగా వున్నా, కొంచెం అతిగా మాట్లాడుతుందేమో! ప్రస్తుతం అనవసరమైన విషయాలు ఇవన్నీ అనిపించింది. అమెరికాలో నివశించే వాళ్ళు ప్రాక్టికల్‌గా ఆలోచిస్తారేమో!?.

xxx xxxx xxxxx xxxxxxxxx xxxxxx

కుర్చీలో వెనక్కి వాలి, నొసలు నొక్కుకుంటూ "మెదడంతా చిందరవందరగా వుంది. ఒళ్ళంతా నొప్పిగా వుంది. కాస్త రిలాక్స్ అయితే బాగుండును" అంది.

"కాసేపు పడుకుంటే అన్నీ తగ్గిపోతాయి" అన్నాను.

"మనసు తేలిక పడడానికి, మధువు ఇచ్చే మత్తుకన్నా కోరుకున్న ప్రియుని బాహువుల్లో లభించే తృప్తి ప్రపంచంలో దేనిలోనూ దొరకదని ఎవరో అన్నారు' అంటూ నావైపు చూసి నవ్వింది. గడ్డ కట్టుకుపోయి కళ్ళప్పగించి ఆమెనే చూస్తుండిపోయాను.

ఉన్నట్టుండి "ఐ వుడ్ లైక్ టు హావ్ సమ్ డ్రింక్. నా బ్యాగ్‌లో విస్కీ వుంది. కాస్త తెచ్చిపెట్టరూ!" అంది నన్ను చూస్తూ.

నాకు అలవాటు లేదు. ఎవరైనా నా ఎదురుగా త్రాగడం కూడా అంత ఇష్టం వుండదు. అలాంటిది నా స్వప్న లోక సుందరి భాగ్యలక్ష్మి...! నివ్వెరపోయి ముంచుకొచ్చింది. అయినా లేచి వెళ్ళి తెచ్చి ఆమె ముందు వుంచాను. ఇది మామూలేమో!.

"ఆదేమిటి? ఒక్క గ్లాసే తెచ్చారు? మరి మీకో?"

"నాకు అలవాటు లేదు, మీరు కానివ్వండి".

"ఓహ్! కమాన్ యార్! మొహమాటపడకండి! నేనేమీ అనుకోను!! మరీ అంత హిపోక్రసీ పనికి రాదు".

మీరు అనుకుంటారని కాదు. నిజంగా నాకు అలవాటులేదు". వస్తున్న కోపాన్ని అణుచుకుంటూ అన్నాను.

వింతగా చూస్తూ "నమ్మలేకుండా వున్నాను. డాక్టర్‌గా వుండి భార్యను పోగొట్టుకొని, ఒంట

రిగా వుంటూ.. జస్ట్ ఐ కాంట్... నేను నమ్మలేకుండా వున్నాను" అంది ఆశ్చర్యంతో

"మీకు గది ఏర్పాటు చేయాలి కదూ!" అంటూ లేచి వచ్చేశా అది మర్యాద కాదని తెలిసినా నాలో జరుగుతున్న అలజడికి తట్టుకోలేక.

ఆమెకు నేనస్సలు గుర్తులేను. ఆమెకు నేను ఏమీ కాను. నేను గుర్తు లేకపోవడం నన్ను ఎక్కువగా బాధించింది.

ఈ ఆలోచనలతో చాలా అలసిపోయిను. కాసేపు ఆమెకు దూరంగా ప్రశాంతంగా పడు కుంటే బావుండు అనిపిస్తోంది. ఆమెతో శేష జీవితాన్ని గడపాలని ఊహల్లో ఉబలాట పడిన నాకు ఇప్పుడు ఆమె త్వరగా వెళ్ళిపోతే బాగుండుననిపిస్తోంది.

గది చక్కబెట్టి వచ్చి ఆమెను పిలిచాను.

బెడ్ మీద వచ్చి కూర్చుంటూ 'మరి మీరో?' అని అడిగింది.

"నేను పక్క రూమ్‌లో పడుకుంటాను, ఏదైనా అవసరం వస్తే పిలవండి".

"నో! నో! నేను ఒంటరిగా పడుకోలేను. మీతోనే పడుకుంటాను" అంటూ గబగబ లేచింది.


విపరీతమైన విసుగు, కోపం వచ్చింది. ఆమె తాగిన మత్తులో మాట్లాడుతోందా? తెలిసే మాట్లాడుతోందా? ఆమె రాక కోటి వసంతాలను పుష్పింపజేసింది. ఆమె ప్రవర్తన అగ్ని పర్వతాలను రగిల్చింది. ఉలిక్కిపడ్డాను. అర్థం కాక ఆమె వైపు చూశాను.

"కెన్ ...యు...హోల్డ్ మి?

ఆ మాటతో నివాలున లేచాను. కోపంతో, అసహ్యంతో వణికి పోయాను. ఆ మనిషిని వెంటనే తరిమి వేయాలనిపించింది. తాగి "కెన్ యు హోల్డ్ మి?" అంటోందా? అంటే నన్ను దగ్గరకు తీసుకోగలనా! అన్న వేడికోలు. ఆమె కళ్ళల్లోని భయం నన్ను నివతుద్ది చేసింది.

"ప్లీజ్... నన్ను దగ్గరకు తీసుకోండి" అని వేడుకుంటున్న ఆమె అసహాయతకు మౌనమే సమాధానంగా అలాగే వుండిపోయాను.

ఆమె మెల్లగా, అతి మెలకువగా, గాఢంగా నా కౌగిలిలో ఇమిడిపోయింది. ఈ అను భవాన్ని నేను చెప్పలేను నాలోని జ్ఞానేంద్రి యాలన్నీ మొద్దుబారిపోయాయి. స్వర్శను కోల్పో యిన శవంలా బిగదీసుకుపోయాను. నాలో ఎలాంటి ప్రకంపన లేదు. నా మనసులో ఎలాంటి స్పందనా కలుగలేదు. నా భావ చైతన్యాన్ని చిగురింపజేసి, నాలోని ఆశ,ని రాశలను ప్రక్కకు తోసి, ఎండిపోయిన నా హృదయంలో తొలకరి జల్లులు కురిపించి, ఈ క్షణం, ఇప్పుడే ఈ అద్వితీయమైన మధురాను భూతితో జీవితం చాలించాలని అనిపించే ఆమె కౌగిలి; ఎక్కడో పిడుగుపాటుకు అదిరి తల్లి ఒడిలో భయంతో అతుక్కుపోయిన పసిపాప భావన కలిగింది. నాకు తెలియకనే నా చేయి ఆమె తల నిమరసాగింది.




ఎప్పుడు నిదుర పట్టిందో తెలియదు. తెల్ల వారి మెలకువ వచ్చేసరికి ఆమె ఇంకా నా ఎదపై పడుకుని వుంది. ఆమె ముఖంలో ఎనలేని ప్రశాంతత కన్పిస్తోంది. ఎందుకో తెలియదు. మళ్ళీ ఈ అవకాశం వస్తుందా! అని అనుకున్నాను.

నేను బాత్ రూమ్‌లో నుంచి బయటికి వచ్చే సరికి ఆమె లేచి కూర్చుని వుంది. నన్ను చూడగానే చిన్నగా నవ్వుతూ తల దించు కుంది. బహుశ: రాత్రి తన ప్రవర్తనకు సిగ్గుగా వుందేమో!.

ఇప్పుడు ఆమెను చూడాలంటే జంకు లేదు. తొట్రుపాటు అంతకన్నా లేదు.

తల వంచుకొని "మిమ్మల్ని ఒకటి అడ గానా?" అంది ఆమె.

"ఒక్కటేమిటి? ఎన్నయినా అడగండి. సందేహం ఎందుకూ! మీరు అడగాలనే కాచుకుని వున్నాను".

"మీకు భార్య అంటే అంత ఇష్టమా?" సూటిగా నా కళ్ళలోకి చూస్తూ అడిగింది.

ఎదురు చూడని ప్రశ్న. తల దించక తప్పింది కాదు. అలా ఎందుకు అడిగిందో నాకు తెలుసు. జవాబు ఆమెకూ తెలుసు.

"ఆవిడ ఎంత అదృష్టవంతురాలు! మీకు దూరం కావడం ఆమె దురదృష్టం".

"ఎవరు దురదృష్టవంతులో, ఎవరు అదృ ష్టవంతులో నిర్ణయించేది ఎవరు? చుట్టుము డుతున్నాయి గతం తాలూకు అగ్నిజ్వాలలు. నాలో అల్లకల్లోలాన్ని సృష్టించే నా భార్య స్మృతులు జ్ఞాపకం తెచ్చుకోని తట్టుకోలేను. మరచిపోయేందుకు మార్గం చూపిస్తుందను కున్న ఈవిడ విడిచి వెళ్ళే ఈ చేదు అనుభవం మరో సంక్షోభానికి నాంది. ఎలా జీవిం చాలి? ఆమె ప్రయాణానికి సిద్ధమౌతూ వుంది. మనసు చికాకుగా వుంది. ప్రయాణం ఏర్పాట్లు చేసి ఇద్దరం క్రిందికి వచ్చాము. మరికొద్ది క్షణా లలో ఆమె వెళ్ళిపోతుంది. మళ్ళీ కన్పిస్తుందో లేదో? కానీ "ఇప్పడయినా మీరు గుర్తుకు వచ్చారు, చాలా సంవత్సరాలు మిమ్మల్ని మర చిపోలేకపోయిను అంటే చాలు!" ఆశలు మళ్ళీ చిగురించడానికి.

కారులో సామానంతా సర్దడం పూర్తయింది. ఇక వీడ్కోలు మాత్రమే మిగిలి వుంది. అప్పుడే గుర్తుకు వచ్చింది. జ్ఞాపక చిహ్నం ఏదైనా ఇస్తే కనీసం ఈ కలయిక అయినా గుర్తుంటుందే మోనని.

"ఒక్క నిమిషం" అని చెప్పి పైకి వెళ్ళాను. నేను తిరిగి క్రిందికి వచ్చే సరికి ఆమె లేదు. వెళ్ళిపోయింది. ఒక్క వీడ్కోలు మాటైనా లేకుండానే హటాత్తుగా అనంతమైన వెలితి నన్ను కబళించి వేసింది.

ఇంతలో నర్సు ఒక కవర్ నా చేతికిచ్చింది. మేడమ్ వెళ్తూ ఇచ్చారు అని చెప్పి. ఆత్రంగా కవర్ విప్పాను.

అది డబ్బు.. కరెన్సీ నోట్లు. విసిరికొట్టాను. నా సభ్యతకు, సంస్కారానికి విలువ. నా చిన్ననాటి స్మృతులకు సమాధి. విపరీత మైన కోపంతో, అసహ్యంతో రగిలిపోయాను. "అయ్యయ్యో! డబ్బు సార్! లక్ష్మి! భాగ్య లక్ష్మి!! అలా విసిరికొట్టకూడదు" అన్నారె వరో. నిలుచోలేకుండా వున్నాను. రగులుతున్న నిరాశా జ్వాలలు ఆమె రాకతో ఆశాజ్యోతు లవుతాయనుకున్నాను. గతం తాలూకు అగ్ని జ్వాలలకన్నా ఆమె విడిచి వెళ్ళిన ఈ చేదు అనుభవంతో నేను ఎలా జీవించాలి? ఇంతగా అవమానిస్తుందా! ఛీ!. ఎగురుతున్నాయి కరెన్సీ నోట్లు. దట్టంగా నీరు గమ్మిన నా కళ్ళకు కవ రులోంచి సగం వెలికి వచ్చిన కార్డు లాంటిది కన్పించింది. చిన్నగా చేతిలోకి తీసుకున్నాను. అడ్రస్ తిప్పి చూశాను.

మా చిన్ననాటి క్లాసు ఫోటో.

## కమోడ్‌ల ప్రదర్శన



ప్రపంచంలో ప్రప్రథమ (లెట్రిన్‌లకు ఉపయోగించే) 'కమోడ్' ల మ్యూజియం ఢిల్లీలో ఇటీవల ప్రారంభించారు. వందకు పైగా దేశాల నుంచి సేకరించిన రకరకాల కమోడ్‌లను ఈ మ్యూజియంలో ప్రదర్శించారు. అందులో ఫ్రాన్స్ దేశపు 14వ లూయి రాజుగారు ఉపయోగించిన కమోడ్ కూడా ఉంది. లూయి లెట్రిన్‌లో కూర్చున్నప్పుడు కూడా రాజాజ్ఞ అమలు చేసేవాడట! చలికాలంలో 1929 నాటి ఎలక్ట్రిక్ కమోడ్, మలాన్ని నిమిషంలో భస్మం చేసి ఎరువుగా మార్చగలిగే లేటెస్ట్ డ్రై కమోడ్ లాంటి మొదలైనవెన్నో రకాల కమోడ్‌లను చూడవచ్చు. బిందేశ్వర్ పాఠక్ ప్రారంభించిన ఈ కమోడ్‌ల మ్యూజియంను దర్శించి ఎందరో ఔరా! అని ముక్కుపై వేలేసుకుని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

మంజూష